దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చెన్నూరు

పట్టనంలోని సరస్వతి నగర్‌లో చింతల రాజా అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. స్థానిక వైసిపి నాయకులు సీతారామయ్య, మండ్లూరి దస్తగిరి, చీర్ల చెన్నయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపు నుంచి రూ.ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. సహాయాన్ని అందించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న చీర్ల చెన్నయ్య

విద్యా సంస్థల బంద్ విజయవంతం

కడప : బంద్‌ను పర్యవేక్షిస్తున్న యువజన, విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

విద్యార్థి యువజన సంఘాలు ఉక్కు రక్షణ, ఉక్కు సాధన కోసం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. బుధవారం జిల్లాలో అన్ని విద్యా సంస్థలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. విద్యా సంస్థలు మూతపడ్డాయి. విశాఖ ఉక్కు రక్షణ, కడప ఉక్కు నిర్మాణం కోసం ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐవైఎఫ్, ఆర్ఎస్‌వైఎఫ్, నిరుద్యోగ జెఎసి సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ చేపట్టారు. కడప నగరంలోని కేజీ టు పీజీ వరకు ప్రయివేట్ విద్యా సంస్థలు ముందుగానే విద్యార్థులకు సెలవు ప్రకటించాయి. ప్రభుత్వ విద్యా సంస్థలను విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వెళ్లి బంద్‌కు మద్దతి ఇవ్వమని కోరగానే అన్ని సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ అఖిల భారత కార్యదర్శి దినేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలరాజు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దస్తగిరి, పిడిఎస్‌యు జిల్లా నాయకులు శ్రీనాథ్, ఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శంకర్, నిరుద్యోగ జెఎసి రాష్ట్ర కన్వీనర్ సిద్ధికి మాట్లాడుతూ విద్యార్థులు, యువకుల 32 మంది బలిదానాలతో, వామపక్ష పార్టీల ఎంపీల రాజీనామాలతో సోవియట్ యూనియన్ సహకారంతో ఏర్పడిన విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానన్న జగన్మోహన్‌రెడ్డి రోజు ఢిల్లీ కేంద్రం ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ఉక్కు రక్షణ కోసం పనిచేయడం లేదని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన పార్టీ సైతం విశాఖ ఉక్కు రక్షణ అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఉక్కు నిర్మాణం కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదని తెలిపారు. ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలకు విద్యార్థులు, యువకులు, వారి కుటుంబ సభ్యులను చైతన్యం చేసి ఈ మూడు పార్టీలకు తగిన శాస్తి చెబుతామని హెచ్చరించారు. ఒక పల్లెటూరి నుంచి రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక నగరంగా ఎదగడానికి విశాఖ ఉక్కు గాజువాకకు తోడ్పడిందని చెప్పారు. వేలాదిమందికి ఉపాధి కల్పిస్తుందని, అటువంటి ఉక్కు పరిశ్రమనే కడపలో నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు రక్షణ కోసం, ఉక్కు సాధన కోసం, విద్యార్థి యువజన సంఘాల పోరాటం ఇది ఆరంభం మాత్రమేనన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలను ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అన్ని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి బంద్ నిర్వహించారు. అనంతరం ఎస్వీ ఇంజినీరింగ్ కాలేజీలో సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, ఓబులేష్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మనోజ్, ఎఐఎస్ఎఫ్ నగర్ కార్యదర్శి శివ, పిడిఎస్‌యు నగర నాయకులు విశ్వం, ఎఐవైఎఫ్ నాయకులు చైతన్య, ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు. **వైవీయూలో... :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైవీయూ, వైయస్సార్ ఎఎఫ్‌యులో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీ కో-కన్వీనర్ ఎం.ఆర్.నాయక్ మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యయన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్, రాకేష్, మహేష్ పాల్గొన్నారు **బద్వేలు :** జిల్లా ఉక్కు కర్మాగారం సాధనకై విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉక్కు పరిశ్రమకు రెండుసార్లు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారే కానీ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయలేదని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, మహిళ కన్వీనర్ సి.గురుదేవి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, రోషన్, పట్టణ నాయకులు గురవయ్య, ఓబుల్‌రెడ్డి, యువరాజ్, సురేంద్ర, సురేష్, బాల గురవయ్య పాల్గొన్నారు. **కాశినాయన :** ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అబ్దుల్, పండు, వంశీ, రమణ, దాసు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** అన్ని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ జమ్మలమడుగు, మైలవరం, ముద్దనూరు మండలాల్లో విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తులసి, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రఘురాముడు, హుస్సేన్ మియా, గౌస్, ఇషాద్ అహ్మద్, బాబ బాషా, సన్నీ, చరణ్ , పవన్, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు గోపి, అంజి, నరసింహ, సూరి, రాఘవ, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షణ కోసం పట్టణంలో అన్ని విద్యాసంస్థలు బంద్ పాటించాయని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం డేవిడ్‌రాజ్ తెలిపారు. బంద్‌ను డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం డేవిడ్‌రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సునీల్, పిడిఎస్ఒ ఓబులేష్, ఆర్‌విఎస్ ప్రతాపరెడ్డి నిర్వహించారు. అభిలాష్, మోహన్‌బాబు, విష్ణు పాల్గొన్నారు. **ముద్దనూరు :** విశాఖ ఉక్కును ప్రయివేట్ సంస్థలకు అప్పగించిన బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్, నాయకులు గణేష్, గోపాల్, చంద్ర, శ్రీదర్, సుదర్శన్ పాల్గొన్నారు. **చాపాడు :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ నాయకులు రాహుల్, రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. **బ్రహ్మంగారిమఠం :** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో కలివెల రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్, కాశి, భరత్ పాల్గొన్నారు.

బద్వేలు : పాఠశాలలను మూయిస్తున్న యువజన, విద్యార్థి సంఘాల నాయకులు

సంక్షోభంలో వ్యవసాయం!

- ఖరీఫ్ తరహాలో తప్పని దుర్భిక్షం
- కరువు ప్రకటనలో తీవ్ర అన్యాయం
- సిఎం గారూ జిల్లాపై కన్నెత్తి చూడండి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎటుచూసిన తీవ్ర దుర్భిక్ష పరిస్థితులే తాండవం చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో కడప జిల్లాకు చోటు దక్కకపోవడం విస్మయాన్ని కలిగించింది. అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపాదించిన కరువు మండలాలు కుదింపునకు గురికావడం ఆందోళన కలిగించింది. ఒకవైపు కొనసాగుతున్న తీవ్ర వర్షాభావం, మరోవైపు అడుగంటిన భూగర్భజలాలతో వ్యవసాయం గల్లంతు కావడం, పశుగ్రాసం కొరవడిన ఫలితంగా పాడి పరిశ్రమ పడకేసిన నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల్లో కరువు మండలాల గుర్తింపులో చోటుచేసుకున్న అన్యాయాన్ని సరిదిద్దడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో కథనం

జిల్లాలో వ్యవసాయ రంగం గల్లంతైంది. ఖరీఫ్ తరహా వర్షాభావ పరిస్థితులే రబీ సీజన్‌ను చుట్టుముట్టేశాయి. ఫలితంగా రబీ సీజన్ సాగు విస్తీర్ణమైన 3.72 లక్షల ఎకరాల్లో 90 శాతం విత్తనం పడని విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిఏటా వ్యవసాయానికి ఖరీఫ్, రబీ సీజన్‌లే ఆధారం. రబీ సీజన్‌లో ఆశించిన వర్షపాతం నమోదు కావడం తెలిసిందే. ఇందులోభాగంగా అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు కావడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గల్లంతైంది. మిగిలిన రబీ సీజన్‌పైనే రైతుల ఆశలు. ఇటువంటి గుండెకాయలాంటి రబీ సీజన్ సైతం ఖరీఫ్ తరహా తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల చుట్టుముట్టిన నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది.

ప్రభుత్వానికి కనిపించని కరువు!

జిల్లాను దుర్భిక్షం చుట్టిముట్టింది. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్‌లు దుర్భిక్షం బారిన పడినప్పటికీ పాలకులకు కనిపించడం లేదు. జిల్లా రబీ విస్తీర్ణం 3.72 లక్షల ఎకరాల్లో 48 వేల ఎకరాల్లో నే విత్తనం పడింది. ఈలెక్కన 13.4 శాతం విస్తీర్ణంలో మాత్ర మే విత్తనం పడినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ కరువు గుర్తింపు పారామీటర్ల ప్రకారం విత్తనం పడిన తర్వాత ఎండిపోవడం, తాగు నీటి సరఫరా లేకపోవడం వంటి పారామీటర్లు ఉన్న నేప థ్యంలో విత్తనమే భూమిలో పడని పరిస్థితుల్లో కరువు నిర్ధారణ పారా మీటర్ల ఆధారంగా కరువు పరిస్థితుల్ని ఎలా లెక్కిస్తారో తెలియడం లేదు. జిల్లాలో వ్యవసాయం గల్లంతైన నేపథ్యంలో ప్రధాన జీవనా ధారం ప్రశ్నార్థకంగా మారింది. ఫలితంగా పశు గ్రాసం కొరవడిన పాడి పరిశ్రమ తీవ్ర ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగమైన పాడి పరిశ్రమ ప్రశ్నార్థకంగా మారడంతో ప్రజానీకంపై పెనుప్రభావం పడింది.

వర్షాభావంతో ఎండిపోయిన వేరుశనగ పంట

కరువు ప్రకటనలో జిల్లాకు చోటేదీ

రాష్ట్రంలో 103 మండలాలు కరువు బారిన పడినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈనేపథ్యంలో కడప జిల్లాలో 17 మండలాలు, అన్న మయ్య జిల్లాలో 23 మండలాలు కరువు బారిన పడ్డాయని జిల్లా అధికార యంత్రాంగం ప్రతిపాదనలు అందజేయడం తెలిసిందే. జిల్లా ప్రతిపాదనల ఆధారంగా రాష్ట్రప్రభుత్వం కడప జిల్లాకు తీవ్ర అన్యాం చేసింది. అన్నమయ్య జిల్లాకు 18 మండలాలకు పరిమితం చేసింది. ఇటువంటి తీవ్ర కరువు పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు ఏడు మీటర్లకుపైగా పడిపోతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఒకవైపు వ్యవసాయరంగం, పాడి పరిశ్రమ రంగంపై పెను ప్ర భావం పడిన నేపథ్యంలో ప్రజానీకం జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా ప్రజా రోగ్యంపై పెనుప్రభావం చూపిస్తోంది. ఇటువంటి దారుణ దుర్భిక్ష పరిస్థితులు కనిపిస్తున్నప్పటికీ పాలకులకు పట్టకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. జిల్లాలో ఇటువంటి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్న నేపథ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

శిల్పారామాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గురువారం పులివెందుల పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కలెక్టర్ విజయ్‌రామరాజు అన్నారు. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ఆయన పరిశీలించి, పర్యటన విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా శ్రీకృష్ణ దేవాలయాన్ని, అనంతరం శిల్పారామంలో పర్యటించి ముఖ్యమంత్రి ప్రారంభించే పనులను పరిశీలించారు. అనంతరం రోప్‌వే ట్రైలర్ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఐవిఆర్‌సిఎల్ సందర్శించి ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, ఆర్అండ్‌బి ఇఇ సిద్ధారెడ్డి, పాడా ప్రత్యేక అధికారి అనిల్ కుమార్‌రెడ్డి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఇలా...

కడప : సిఎం జగన్ రెండు రోజులు అన్నమయ్య, కడప జిల్లాల్లో పర్యటిస్తారని కలెక్టర్ విజయ్‌రామరాజు పేర్కొన్నారు. గురువారం విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో కడపకు 10.30 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రాయచోటికి హెలికాప్టర్‌లో 11:50 గంటలకు చేరుకుంటారు. స్థానికంగా రెండు వివాహ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్‌లో 1:30 గంటలకు పులివెందులకు చేరుకుంటారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. 4.30 గంటలకు ఇడుపులపాయకు చేరుకుని అక్కడే బస చేస్తారు. శుక్రవారం 8:30 గంటలకు ఆర్కే వ్యాలీ పోలీస్‌స్టేషన్, జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం 9:00 గంటల నుండి 11:30 గంటల వరకు అక్కడి ప్రజలతో మమేకమై మాట్లాడుతారు. అనంతరం అక్కడి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి 11:35 గంటలకు వైయస్సార్ ఎస్టేట్ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. 11:55 గంటలకు అక్కడనుండి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12:15 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి విమానంలో బయలుదేరి 1:10 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. రోడ్డు మార్గాన బయలుదేరి 1:35 గంటలకు తన నివాసానికి సిఎం చేరుకుంటారు.

రైతులకు సూచనలిస్తున్న ఎఓ సాయిజ్యోతి

మినుము పంటను పరిశీలించిన ఎఒ

ప్రజాశక్తి-వల్లూరు

మండల వ్యవసాయ శాఖ అధికారిని సాయి జ్యోతి బుధవారం మండల పరిధిలోని గోటూరు గ్రామంలో మినుము పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో మినుము పంటను రైతులు అధికంగా సాగు చేశారన్నారు. ప్రస్తుత పరిస్థితులను పంట తట్టుకునేందుకు రైతులు నెలలోపు పురుగు మందులను వాడాలని రైతులకు సూచించారు. మండలంలో 2546 ఎకరాలలో మినుము పంట సాగు సాగు చేశారని, 664 ఎకరాలు నీటిపారుదల కింద, 1822 ఎకరాల వర్షాధారం కింద సాగు చేశారన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి మౌనిక, రైతులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం : పిఒ

ప్రజాశక్తి-కడప సిటీ

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపకరిస్తాయని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎ.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప మున్సిపల్ మైదానంలో జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతుల శాఖ, సమగ్ర శిక్ష కడప వారి సంయుక్త ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్‌రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్ జెండాను ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రపంచ స్థాయిలో జరిగిన వివిధ దివ్యాంగ క్రీడా పోటీలలో మన దేశానికి సంబంధించిన విభిన్న ప్రతిభావంతులు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి దివ్యాంగ విద్యార్థులు రన్నింగ్, షాట్ పుట్, లాంగ్ జంప్ తదితర క్రీడలలో పోటీలను నిర్వహించారు. క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగ విద్యార్థులకు మెడల్స్‌తో పాటు ప్రశంశాపత్రాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా సమన్వయకర్త మిట్టా కేశవరెడ్డి పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

ప్రజాశక్తి-కడప

కడప ఆర్ట్స్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఫైనల్ ఇయర్ బిఎస్‌సి విద్యార్థులకు పులివెందులలోని ప్లాంటిజెన్ మొక్కల కణజాల వర్ధన సంస్థకు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్తులో పరిశోధన వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ వృక్ష శాస్త్ర విభాగం వారు బాటనీ విద్యార్థుల కోసం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి ఎం.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ కంప్లీట్ చేయడానికి క్షేత్రస్థాయి పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు కార్యక్రమానికి వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి.శివరామకృష్ణ, తిలక్, విద్యాసాగర్, డాక్టర్ సురేష్ బాబు నేతృత్వం వహించారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత నుంచి తప్పుకుంటూ మరో వైపు ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నింటినీ ప్రయివేటీకరణకు సిద్ధపడటం అన్యాయమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు మాధవన విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి.మహేష్ బాబు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బంద్‌కు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని ముఖ్యమంత్రి అనేక పర్యాయాలు ప్రకటనలు చేసినప్పటికీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు.

స్పష్టమైన వైఖరి ప్రకటించాలి : డివైఎఫ్ఐ

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరి ప్రజలకు, యువతకు తెలపాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జిల్లాకు అనేక మార్లు వస్తున్నారు, పోతున్నారన్నారు. ఉక్కుపై స్పష్టత ఇవ్వాలని యువత ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, డి.ఎం. ఓబులేసు, నగర ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

ఎల్ఎల్‌బి పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని ఎల్ఎల్‌బి మూడు, ఐదేళ్ల సెమిస్టర్, బాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్ తన చాంబర్లో విడుదల చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రర్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్‌రెడ్డితో కలిసి పరీక్షల ఫలితాలపై చర్చించారు. అనంతరం ఫలితాల గురించి విసి మాట్లాడుతూ సెప్టెంబర్‌లో జరిగిన పరీక్షల ఫలితాలను త్వరితగతిని విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్షల విభాగాన్ని అభినందించారు. మూడేళ్ల ఎల్ఎల్‌బి 2వ సెమిస్టర్ 339 మంది హాజరు కాగా 190 మంది ఉత్తీర్ణత (56.05 శాతం) సాధించారని తెలిపారు. ఐదేళ్ల ఎల్ఎల్‌బి కోర్సులో 6వ సెమిస్టర్ పరీక్షలు 72 మంది రాయిగా 40 మంది (55.56 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. 8వ సెమిస్టర్‌లో 111 మంది హాజరు కాగా 78 మంది విద్యార్థులు (70.27 శాతం) పాసయ్యారని వివరించారు. 10వ సెమిస్టర్ లో 126 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా 106 మంది (84.13 శాతం) ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ 2,4,6 సెమిస్టర్ల లో 100 శాతం ఉత్తీర్ణత లభించిందని తెలిపారు. పరీక్షల విడుదల కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ సహాయ అధికారి డాక్టర్ సుమిత్ర పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న విసి సుధాకర్

నేటి నుంచి వైనీడ్స్ జగన్ కార్యక్రమం

ప్రజాశక్తి - కడప

ఈ నెల 9వ తేదీ నుంచి ఉభయ జిల్లాల్లో వైనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు కె.సురేష్ బాబు, జడ్‌పి చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. బుధవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం సమానంగా అమలు జరుగుతుందన్నారు. అమలు చేసిన పథకాల వివరాలు ఇంటింటికి తిరిగి కరపత్రాల పంపిణి చేస్తామన్నారు. విద్యతో పాటు అరోగ్యానికి సిఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. ఇంటింటికి తిరిగి అరోగ్య పరీక్షలు నిర్వహించి అరోగ్యానికి అదిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిందన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్‌కుమార్, కార్పొరేటర్లు శ్రీరంజన్, చంద్రహాస్ పాల్గొన్నారు.

ఆచార్య సత్తార్‌కు జాతీయ ఆజాద్ అవార్డు

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ విజయవాడ నగరంలో జరగనున్న జాతీయ విద్యా దినోత్సవం (మౌలాన అబుల్ కలాం ఆజాద్) జయంతి సందర్భంగా 50 ఏళ్లుగా ఉర్దూ సాహిత్య, విద్య, సాంస్కృతిక, విమర్శ, పరిశోధన రంగాల్లో విశిష్ట సేవలందించిన కడప నగరానికి చెందినవారు విశ్రాంత ఆచార్య ఉర్దూ కవి, రచయిత, సయ్యద్ అబ్దుల్ సత్తార్ సాహిర్, ఉర్దూ శాఖ అధ్యక్షుడు (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి)కు జాతీయ స్థాయి మౌలాన అబుల్ కలాం ఆజాద్ ప్రతిష్టాత్మక అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.1.50 లక్షల పారితోషకం, ప్రశంసాపత్రం, మోమెంటో అందజేసి ఘనంగా సన్మానించనున్నారు.

కడప నగరానికి చెందిన ప్రముఖ ఉర్దూ కవి సత్తార్ ఫైజి సి.కె.దిన్నె మండలం ములవంక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఉర్దూ బాల సాహితి వెత్తకు నంద్యాల జిల్లా కార్వానె ఉర్దూ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఉర్దూ దినోత్సవం సందర్భంగా ఈనెల 9వ తేదీ ఉదయం వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో "ఉర్దూ రతన్" అవార్డు ప్రశంస పత్రం, మోమెంటో, శాలువతో సంస్థ స్థాపకుడు అబ్దుల్ అజీజ్ సత్కరించనున్నారని కడప బజ్మె జావీద్ ఉర్దూ సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ అంజద్ అలి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఖాజ పీర్ తెలిపారు. ఈ ఇద్దరు ఉర్దూ రంగంలో విశిష్ట సేవలు అందించి కడప జిల్లాకు పేరుప్రతిష్టలు, ఉర్దూ సాహితి రంగానికి వన్నె తెచ్చారని వారి సేవలు రాష్ట్రనికి గర్వకారణం హర్షం వ్యక్తం చేసారు. పలు ఉర్దూ సాహితీ సంస్థలు అభినందనలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

ప్రజాశక్తి-చెన్నూరు : పట్టనంలో రూ.28.50 లక్షలతో చేపట్టనున్న డ్రెయినేజీ పనులకు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించేందుకు గురువారం రానున్నారని వైసిపి మండల నాయకులు తెలిపారు. చెన్నూరు బస్టాప్ వద్ద నుంచి సాంబరాజు ఇంటి వరకు నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న తాంతియా కుమారి

బిజెపి, వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు తాంతియా కుమారి

ప్రజాశక్తి-కడప

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి పాలనలో మహిళలకు, దళితులకు, బడుగు బలహీన వర్గాలకు రక్షణ కరువైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు తాంతియా కుమారి అన్నారు. బుధవారం కడపకు వచ్చిన ఆమె డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి, వైసిపి పాలనలో మహిళలపై, దళితులు బడుగు బలహీన వర్గాలపై అత్యాచారాలు పెరిగిపోయాయని తెలిపారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు, దళితులకు, బడుగు బలహీన వర్గాలకు, ప్రజలందరికీ మేలు, న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాల పాలనలో జరుగుతున్న అన్యాయంపై రాహుల్ గాంధీ నేతృత్వంలో మరో స్వాతంత్ర సంగ్రామ పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పునాదులపైనే జగన్ పరిపాలన సాగుతుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం మహిళలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. యువత ఆగ్రహవేశముతో ఉన్నారన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు శ్యామలమ్మ, మాజీ సేవాదళ్ చైర్మన్ షేక్ గౌసియా, నగర అధ్యక్షురాలు లావణ్య, నాగరాణి, మల్లికా బేగం, లోకేశ్వరి, గౌరీదేవి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పొట్టిపాడు చంద్రశేఖర్ రెడ్డి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

నేడు న్యాయ సేవల దినోత్సవం : జడ్జి

ప్రజాశక్తి-కడప

జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 9వ తేదీన న్యాయ సేవల దినోత్సవం (లీగల్ సర్వీసెస్ డే)' నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రదీప్ కుమార్ తెలిపారు. సుప్రీం కోర్టు 1995లో న్యాయ సేవల దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. మహిళలు, వికలాంగులు, షెడ్యూల్ తెగలు, పిల్లలు, షెడ్యూల్ కులాలు, మానవ అక్రమ రవాణా బాధితులు, ప్రకృతి వైపరీత్యాల బాధితులైన బలహీన వర్గాలకు దేశవ్యాప్తంగా ఎటువంటి రుసుము లేకుండా న్యాయ సేవలను అందించడం న్యాయ సేవల దినోత్సవం జరుపుకోవడం యొక్క ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని సురభి పంచాయతీ కుప్పగుట్టపల్లెలో బాబురెడ్డి తోపాటు మరి కొంతమంది బుధవారం టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆ పార్టీ మారుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీ మారిన వారిలో బి.శివారెడ్డి, బి.ఓబుల్‌రెడ్డి, బి.రామాంజులురెడ్డి, నాగార్జునరెడ్డి, వై.నాగార్జున, వై.లోకనాథ, ఎం.రామాంజులు, జి.ప్రభాకర, జి.మోహన్, పి.రవి, పి.పవన్‌కుమార్, పి.మధుమోహన్, పి.కిరణ్‌కుమార్, జి.వెంకటేశ్వర్లు, జి.శ్రీశ ఉన్నారు. వీరికి ఆర్.శ్రీనివాసరెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లె మహేశ్వరరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పులివెందుల తాలూకాలోని అన్ని మండలాల ఇన్‌ఛార్జులు, చక్రాయపేట మండల పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో నాయకులు

భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో..

జమ్మలమడుగు రూరల్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దముడియం మండలం మేడిదిన్నె గ్రామానికి చెందిన 20 కుటుంబాలను ఆ పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు వెన్నుదన్నుగా ఉంటా నన్నారు. పాత, కొత్త కలయికతో రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో రుషికేశవరెడ్డి, వెంకటేష్, పెద్దయ్య, సురేంద్రబాబు, పాపన్న, చిన్న పెద్దయ్య, నాగరాజు, శ్రీని వాసులుతోపాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో చిన్నపసుపుల శ్రీని వాసులురెడ్డి, భూసిరెడ్డి, శ్రీనివాసులు, రాజు, వలి పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న భూపేష్‌రెడ్డి

ఇకెవైసి నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె రైతు సేవా సహకార సంఘం సొసైటీ బ్యాంకులో సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని సొసైటీ సిఇఒ జగన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సొసైటీ బ్యాంకులను ఆన్‌లైన్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు. ఇందులో భాగంగా రైతులు ఇకెవైసి చేయించుకోవాలన్నారు. రైతులు దరఖాస్తు ఫారం పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే రైతుకు సంబంధించిన ఆధార్, రేషన్‌కార్డు, డిసిసిబి బ్యాంక్ అకౌంట్, పట్టాదారు పాస్‌పుస్తకం, జిరాక్స్ పత్రాలను అందజేయాలన్నారు. రైతులు వెంటనే సొసైటీ బ్యాంకులో పత్రాలను అందజేసి ఇకెవైసి పూర్తి చేయించుకోవాలని ఆయన సూచించారు.

ఎస్‌సి కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నానుబాలపల్లె రోడ్డు సమస్యపై మైదుకూరులో ఎస్‌సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ను మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు బిట్టిబాబు కలిసి సమస్యను వివరించారు. ఇందుకు స్పందించిన చైర్మన్ ఆర్‌డిఒ, తహశీల్దార్, సిఐతో మాట్లాడారు. 15 రోజుల్లో రోడ్డు వేయకపోతే నేరుగా గ్రామానికి వస్తానని చైర్మన్ హామీ ఇచ్చారని బిట్టిబాబు తెలిపారు.

విక్టర్ ప్రసాద్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు

బిజెపి, వైసిపి రాహుకేతువులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రాహుకేతువులుగా దాపురించాయని పిసిసి మీడియా చైర్మన్ ఎన్ తులసిరెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసనగా బుధవారం సాయంత్రం స్థానిక పుట్టపర్తి సర్కిల్‌లో జనాగ్రహ సభ ఏర్పాటు చేశారు. ముందుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి భారత్‌ను అప్పుల భారత్‌గా మార్చిందన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. అరాచక ఆంధ్రప్రదేశ్ అయిందని విమర్శించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారి, పిసిసి ప్రధాన కార్యదర్శి నజీర్, ప్రొద్దుటూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ సుబ్రహ్మణ్యం శర్మ, ఇన్‌ఛార్జి నజీర్, పట్టణ అధ్యక్షుడు జీలాన్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఎద్దుల బండిని ఢీకొన్న వాహనం

రోడ్డు ప్రమాదంలో ఎద్దు మృతి, వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక గండి రోడ్డులో ఇసుక బండిని బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో ఒక ఎద్దు మృతి చెందగా, బండిలో ఉన్న పద్మావతి అనే వ్యక్తి గాయపడ్డాడు. మరో ఎద్దుకి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన ఎద్దు ఖరీదు రూ.లక్ష అని బాధితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని రాంపల్లెకు చెందిన పద్మావతి అనే వ్యక్తి ఎద్దుల బండితో జీవనం సాగిస్తున్నాడు. బుధవారం పాపాఘ్ని నదిలో నుండి బండి ద్వారా ఇసుకను వేంపల్లెకు తరలిస్తుండగా గండి రోడ్డులో వెనుక వైపు నుండి బొలెరో వాహనం ఢీకొంది. ఎద్దుల బండి పొలాల్లోకి పడిపోయింది. గాయపడిన శివను 108 ద్వారా వేంపల్లె ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించారు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ సుధాకర్ నాయక్ పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

40 మందిపై కేసు : సిఐ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు ఎస్‌బిఐ శాఖలో రూ.3.17కోట్ల మోసం జరిగిన కేసులో భాగస్వామ్యం ఉన్న 39 మందిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సిఐ ఇబ్రహీం తెలిపారు. గత కొన్ని రోజులుగా గోల్డ్‌అప్రైజర్ చంద్రమోహన్, ఖాతాదారులు ఈ మోసానికి పాల్పడ్డారని తెలుస్తోంది. ఖాతాదారులు బంగారు నగలని చెప్పి బ్యాంకులో రుణాలు తీసుకున్నారు. ఉన్నతాధికారుల పరిశీలనలో కొన్నింటిలో నాణ్యతలోపం ఉందని, మరి కొన్నిటికి బంగారు పూత పోసినట్లు తెలిసింది. రీజనల్ మేనేజర్ ఫిర్యాదుతో గోల్డ్ అప్రైజర్‌తోపాటు 39మంది ఖాతాదారులపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఇబ్రహీం తెలిపారు.

వైద్యులు లేక రోగులకు ఇక్కట్లు

ప్రజాశక్తి - కొండాపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు లేకపోవడంతో రోగులు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందించాల్సి ఉంది. అలాంటి వైద్య కేంద్రంలో నలుగురు డాక్టర్లు ఉండాలి. కేవలం ఇద్దరు మాత్రమే పనిచేస్తున్నారు. వీరిలో డాక్టర్ సుజాత బుధవారం డిప్యుటేషన్‌పై జమ్మల మడుగుకు వెళ్లారు. మరో డాక్టర్ సాంబశివారెడ్డి ఫ్యామిలీ పిజిషియన్ కార్యక్రమంలో ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో బుధవారం డాక్టర్లు లేక రోగులు అనేక బాధలు పడాల్సి వచ్చింది. బుధవారం వచ్చిన కొందరు రోగులకు సెలైన్ ఎక్కించాల్సి వచ్చింది. అక్కడ పనిచేసే స్టెఫీ అనే మహిళ ఉద్యోగి తనకు సెలైన్ బాటిల్ పెట్టటం కూడా రాదని, ఎవరికి చెప్పాలో చెప్పుకోండి అని రోగులతో ఖరాకండిగా అంటున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు అనేకం జరిగినట్లు రోగులు చెబుతున్నారు. ఆపద సమయంలో ఆసుపత్రికి వస్తే ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నాయని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలను కాపాడు కోవాలనే ఉద్దేశ్యంతో అధిక డబ్బు ఖర్చు చేస్తూ ప్రయివేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆశయసాధనకు ఆసుపత్రి సిబ్బంది సహకారం లేదని విమర్శలున్నాయి. రోగులకు అందుబాటులో ఉంటూ..వారితో సాను కూలంగా వ్యవహరించే వైద్యులు, సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


డాక్టర్ లేక డోర్‌కు కర్టెన్ వేసిన గది

సిఎం జిల్లా పర్యటనను బహిష్కరించాలి

మాట్లాడుతున్న పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కడప జిల్లాకు పదే పదే అన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న జిల్లా పర్యటనను ప్రజలు బహిష్కరించి, తమ నిరసనను తెలపాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో జిల్లా అనేక విధాలుగా నష్టపోయిందన్నారు. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా కడప జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్నట్లు చెప్పారు. జూన్ నుంచి అక్టోబర్ నెల వరకు జిల్లాలో 535.40 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 352.80 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైందని తెలిపారు. జిల్లాలో 36 మండలాలు ఉండగా.. కొండాపురం మండలం తప్ప మిగతా 35 మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదైందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ భజన్ కల్యాణ్‌గా మారాడని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. మోడీ నాయకత్వంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అటు దేశానికి ఇటు రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. దేశాన్ని అప్పుల భారత్‌గా చేసి దేశాన్ని అమ్మకానికి పెట్టిందని తెలిపారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. పోలవరం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్‌తో సహా, విభజన చట్టంలోని అనేక అంశాలు అమలు కాలేదన్నారు. మోడీ పోరాట యోధుడని, తనకు ఇష్టమైన నాయకుడని, తనకు పెద్దన్నతో సమానమని, మూడోసారి పీఎం కావాలని కోరుకుంటున్నానని పవన్‌కల్యాణ్ పొగడడం శోచనీయమన్నారు. జనసేన నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. పవన్ మేక వన్నె పులి అని తేలిపోయిందని తెలిపారు.

ముఖ్యమంత్రి సారూ.. న్యాయం చేయండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కడప జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తమకు న్యాయం చేయండి అంటూ వెటర్నరీ కళాశాల కాంట్రాక్టు ఉద్యోగులు వేడుకుంటున్నారు. మండలంలోని గోపవరం పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ కళాశాలలో కాంట్రాక్ట్ ఏజెన్సీ పనిచేస్తున్న 45 మంది మెస్ వర్కర్లు, సెక్యూరిటీ సిబ్బంది తొమ్మిదేళ్లుగా పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీల నుండి, అనేక సమస్యలు భరిస్తున్నామన్నారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు, పెద్దలకు తెలియజేసినా న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలపై దృష్టి పెట్టి తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు సిఎంను కోరుతున్నారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం నుంచి 'ఎపికి జగనే ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరులోని వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయి, అర్హులు ఉన్నారా అనే దానిపై అధికార యంత్రాంగం, పార్టీ నాయకులు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మాట్లాడుతారని తెలిపారు. టిడిపి నాయకులకు దమ్ముంటే తమతో కలిసి ప్రజల వద్దకు రావాలన్నారు. మేలు చేశామని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. అధికారులతో పాటు వైసిపి నాయకులు, మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల కన్వీనర్లు సమన్వయంతో కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, చాపాడు ఎంపీపీ టి.లక్ష్మయ్య, మైదుకూరు వైస్ ఎంపిపి రఘురామిరెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షుడు లింగన్న, చాపాడు మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు రామ్మోహన్‌రెడ్డి, మేకల రత్నకుమార్, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

'సీమ' రైతుల కష్టాలు సిఎంకు తెలియవా? : 'వరద'

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాయలసీమలో వర్షాల్లేక రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రాయల సీమలో కరువు జాడలు కనిపించడం లేదనడం హాస్యాస్పదంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక నెహ్రూరోడ్‌లోని తన కార్యాలయంలో వరదరాజులరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ రైతుల కష్టాలు సీఎంకు తెలియవా అని పేర్కొన్నారు. పొలాల్లో విత్తుకొని వర్షాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కేసీ కెనాల్ ద్వారా ఆరు తడి పంటలకు నీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందన్నారు. రాయలసీమలో కరువు లేదని సీఎం జగన్ చెప్పడం దుర్మార్గమన్నారు. అధికారుల నివేదికల ఆధారంగా కరువు మండలాలు ప్రకటించాలన్నారు. గత ప్రభుత్వాలు రైతులకు మేలు చేసేలా అధికారుల నివేదిక ప్రకారం రాయితీ, పంట నష్టం ఇచ్చేవారన్నారు. వైసిపి ప్రభుత్వం పంటలు నష్ట పోయిన, లేదా వేయలేక పోయిన వారికి న్యాయం చేయాలన్నారు. చీప్ లిక్కర్ అమ్మి ప్రజల రక్తాన్ని తాగుతున్న ముఖ్యమంత్రి, లిక్కర్ కంపెనీలన్ని తన అనుచరుల చెప్పుచేతుల్లో పెట్టుకొని వ్యాపారం చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు అన్నదమ్ములుగా అక్కచెల్లెలుగా చెప్పుకునే సీఎం వారికి ఏ న్యాయం చేశారో చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందేవారని తెలిపారు. నేటి ప్రభుత్వంలో ఒక్క సబ్సిడీ రుణమైన ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జిల్లా వాసిగా ఉంటూ ఇక్కడి ప్రజలకు మోసం చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, జిన్నా రోడ్డు మహమ్మద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యా రంగ సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - చాపాడు

ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమమే ఎస్‌టియు ధ్యేయమని ఆ యూనియన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మైదుకూరులోని ఎంఇఒ కార్యాలయ ఆవరణలో బుధవారం రీజినల్ కన్వీనర్ బి.కె.సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్‌టియు 77వ వార్షిక కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్‌టియు అని తెలిపారు. ఎన్నో చారిత్రక ఉద్యమాలకు సారథ్యం వహించి, ముందుండి నడిపించిన సంఘమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై. వెంకట సుబ్బయ్య మాట్లా డారు. కార్యక్రమంలో ఎంఇఒలు పద్మలత, నరహరిశర్మ, రాష్ట్ర నాయకులు బి.బాలరాజు, సి.రామచంద్రారెడ్డి, పాలకొండయ్య, సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు మల్లేశ్వరరెడ్డి, రమేష్, వీరారెడ్డి, కో-కన్వీనర్ నాగేంద్ర, మండల బాధ్యులు రాజు, రవికుమార్ రెడ్డి, రమణయ్య, మహమ్మద్ జాన్, ఈశ్వరయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రఘునాథరెడ్డి

నేటి నుంచి వైనీడ్స్ జగన్ కార్యక్రమం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

నియోజకవర్గంలో గురువారం నుంచి వైనీడ్స్ జగన్ అనే కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మరోసారి ప్రజల వద్దకు వెళ్లే ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమం గురువారం నుండి డిశంబర్ 30వరకు సాగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు ఒకవైపు, ప్రభుత్వ అధికారులు మరోవైపు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించాలన్నారు. ఇదే సమయంలో గత ప్రభుత్వం మరచిన హామీలను తెలియజేయాలన్నారు. కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు పర్యవేక్షిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

IN THE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE, KADAPA

MVOP No: 22/2022

1) P.Prameela and others.

Vs

1) Shaik Gouse mohiddin S/o Rasool aged 41 years R/o D.No: 2/207C M R Palli (V), chintha kommadinne (M) Kadapa dt.

SUMMONS TO R1 U/O 5.R1 AND 5 OF CPC

పై తెలిపిన పిటిషనర్ల కుమారుడు రోడ్డు ప్రమాదంలో చనిపోయినందుకుగాను 1వ రెస్పాండెంట్లు అయిన నీపై మరియు 2వ రెస్పాండెంట్ పైన నష్టపరిహారము కోరి మీపై కేసు దాఖలు చేసియున్నారు. 1వ రెస్పాండెంట్ అయిన నీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో నీవు స్వయముగా గాని మరియు వకీలు ద్వారా గాని 23.11 2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు హాజరై మనవి చేసుకోగలరు. లేనియెడల ఈ కేసు నీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the court//
K VENKATA SUBBAIAH
K.KRISHNAIAH
Advocates,
Kadapa.
Cell: 9440994702

రోగులతో బాధ్యతగా మెలగాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు బాధ్యతగా మెలగాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆస్పత్రి డెవలప్‌మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటల్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది రోగులకు చికిత్స విషయంలో నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రఫిక్ పాషా, వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి హనుమంత్ రెడ్డి, డైరెక్టర్లు సురేష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

బిసి కార్పొరేషన్ డైరెక్టర్‌గా గంగాధర్ యాదవ్

ప్రజాశక్తి - వేంపల్లె



బిసి కార్పొరేషన్, యాదవ సంక్షేమం రాష్ట్ర డైరెక్టర్‌గా వడ్డరపు గంగాధర్ యాదవ్‌ను నియమిస్తూ బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. మండలంలోని తాళ్ళపల్లె గ్రామానికి చెందిన గంగాధర్ యాదవ్ వైసిపికి చేసిన సేవలను గుర్తించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పదవి ఇచ్చారు. రెండేళ్లపాటు ఆయన డైరెక్టర్ పదవిలో ఉంటారు. ఈ సందర్భంగా గంగాధర్ యాదవ్ మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డి, మైనార్టీ శాఖ మంత్రి అంజాద్‌బాషా, కడప మేయర్ సురేష్ బాబు, జడ్పీ చైర్మన్ అమర్నాథ్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవితో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. బిసిల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గంగాధర్ యాదవ్‌కు డైరెక్టర్ పదవి రావడంతో మండలంలోని వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన

ఎర్రగుంట్ల : మండలంలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు (1997-98) 10వ తరగతి విద్యా ర్థులు బుధవారం సరస్వతి విగ్రహాన్ని నెలకొల్పారు. అనంతరం విద్యార్థులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను, ప్రస్తుత ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రస్తుత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అప్పటి విద్యార్థులు

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : KADAPA

I.P. No.57 /2023

Chandaluru Ramesh, S/o. C.Anjaneyulu, Hindu, aged 44 years, residing at D.No. 1/104, Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9703734600) Presently residing at D.no. 4/93, Maruthi Nagar, Kadapa City and District. **...Petitioner**

Vs

1) Poluru Ramalakshumma, W/o. P. Naga Mallaiah, Hindu, aged about 50 years, residing at Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 7674050137).
2) Sanivaram Eswaramma, W/o. S. Krishna Reddy, Hindu, aged about 60 years, School Aaya, residing at P. Kothapalli Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 7382016584).
3) Cheerlu Subbarayudu, S/o. C. Pullaiah, Hindu, aged about 44 years, Auto Driver, residing at P. Kothapalli Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9704654105).
4) Andhuri Siva Reddy, S/o. A. Bali Reddy, Hindu, aged about 50 years, Farmer, residing at Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9000407574).
5) Pinnapareddy Venkata Subba Reddy, S/o. P. Chinna Chenna Reddy, Hindu, aged about 45 years, Farmer, residing at Yerraballi Village, Atluru Mandal, Kadapa District. (Cell No. 9618165362).
6) Jyothi Pedda Venkata Subba Reddy, S/o. J. Lakshmi Reddy, Hindu, aged about 60 years, Farmer, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 8374335604).
7) Peram Ramudu, S/o. P. Nagaiah, Hindu, aged about 50 years, Auto Owner, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9701466976).8) Chittiboina Lakshumma, W/o.
8) C. Narasimhulu, Hindu, aged about 50 years, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District.
9) Jala Obulesu, S/o. J. Pedda Obaiah, Hindu, aged about 42 years, Farmer, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 7702849184).
10) Sura Ramalakshumma, W/o. S. Bala Narasimha Reddy, Hindu, aged about 50 years, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9346867447).
11) Manupati Shyamala, W/o. M. Gangulaiah, Hindu, aged about 45 years, Petty Shop, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9398090758).
12) Nagipogu Prabhakar, S/o. N. Raja, Hindu, aged about 34 years, Petty Shop, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 7075659054).
13) Gontla Nagarajamma, W/o. G. Sekhar Rao, Hindu, aged about 55 years, Petty Shop, residing at Ashok Nagar, Badvel Town, Kadapa District. (Cell No. 9704294359)
14) Boyilla Sireesha, W/o. B. Krishna Reddy, Hindu, aged about 33 years, residing at Kumbagiri Village Atluru Mandal Kadapa District. (Cell No. 9959549076)
15) Miriyam Munemma, W/o. M. Venkataiah, Hindu, aged about 50 years, residing at Bogepalli Colony, Narkatpalli Village, Vontimitta Mandal, Kadapa District, (Cell No. 9908686496).
16) Toka Venkata Subbaiah, S/o. T. Venkataiah, Hindu, aged about 50 years, Farmer, residing at Vanthatipalli Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9989143811).
17) Siddavatam Manjulamma, W/o. S. Chandra Reddy, Hindu, aged about 40 years, Farmer, residing at Vanthatipalli Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 8978258965).
18) Paturu Subba Reddy, S/o. P. Subba Reddy, Hindu, aged about 60 years, Farmer, residing at Vanthatipalli Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9618610781).
19) Mukkara Eswar Reddy, S/o. M. Gopi Reddy, Hindu, aged about 52 years, Farmer, residing at D.No. 1/52, Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 8897917599).
20) Nalla Padmavathi, W/o. N. Chennaiah, Hindu, aged about 38 years, residing at Eguvapeta Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9052520773).
21) Maddela Chandrakala, W/o. M. Ravi, Hindu, aged about 48 years, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9618281015)
22) Busi Venkata Subba Reddy, S/o. Lakshmi Reddy, Hindu, aged about 38 years, Private Employee, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 8660109637).
23) Chappidi Ramanaiah, S/o. C. Nagaiah, Hindu, aged about 60 years, Farmer, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9959528317).
24) Jala Sarojamma, W/o. J. Pedda Obaiah, Hindu, aged about 55 years, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 7207349736).
25) Madhagani Subbarayudu, S/o. M. Gangaiah, Hindu, aged about 38 years, Financier, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9618819036)
26) Busi Venkata Ramana Reddy, S/o. B. Lakshmi Reddy, Hindu, aged about 50 years, Farmer, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 9908352125).
27) P. Siddamma, W/o. P. Sunkanna, Hindu, aged about 60 years, Farmer, residing at Jyothi Village, Khader Bunglow, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9052481195).
28) Mukkara Nirmala, W/o. M. Rami Reddy, Hindu, aged about 46 years, Farmer, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 8106060610).
29) Gali Rathnamma, W/o. G. Venkatesu, Hindu, aged about 32 years, residing at Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9676638780).
30) Bovilla Obulesu, S/o. B. Obaiah, Hindu, aged about 40 years, Driver by profession, residing at Jyothi Village Sidhout Mandal, Kadapa District. (Cell No. 8309198048).
31) Y. Nagalakshumma, W/o. Late Seenu, D/o. Y. Janaiah, Hindu, aged about 36 years, residing at Kampalem Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 7981320031).
32) S. Gangadhar, S/o. S. Chinna Gangi Setty, Hindu, aged about 55 years, Gold Shop, residing at D.No. 20/1079, R.K. Nagar, Kadapa city, Y.S.R. District. (Cell No. 9959761775).
33) Ayyapu Varalakshmi Devi, W/o. A. Nageswara Rao, Hindu, aged about 50 years, Petty Shop, residing at Mudamala Village, B. Mattam Mandal, Kadapa District. (Cell No. 9676735683).
34) V. Lakshmi Devi, W/o. V. Srinivasulu, Hindu, aged about 45 years, Tailor, residing at Pakkirpalli, Kadapa city, Y.S.R. District. (Cell No. 9381044546).
35) Pallem Lakshmi Devi, D/o. P. Mukkara Gopi Reddy, Hindu, aged about 47 years, Tailor, residing at Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9052520780).
36) Chittiboina Venkata Subbaiah, S/o. C. Narasimhulu, Hindu, aged about 55 years, Farmer, residing at Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9676334011).
37) Jangiti Gangaraju, S/o. J. Lakshumaiah, Hindu, aged about 36 years, Farmer, residing at Ramapuram Village, Rajampeta Mandal, Annamayya District. (Cell No. 7286073836).
38) Nalla Chennaiah, S/o. N. Chennaiah, Hindu, aged about 45 years, Farmer, residing at Bandarupalli Colony, Eguvapeta, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9989920480).
39) Gadhamsetty Bala Narasimhulu, S/o. G. Krishna Murthy, Hindu, aged about 44 years, Petty Shop, residing at Chenchaiahgaripalli Village, B. Mattam Mandal, Kadapa District. (Cell No. 8106923945).
40) Nagalarapu Siva Prasad, S/o. N. Chinna Subbaiah, Hindu, aged about 50 years, Auto Owner, residing at S. Rajampeta Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 7799830543).
41) Kanagala Rajeswari, W/o. K. Narasimha Rao, Hindu, aged about 40 years, Farmer, residing at D.No. 1/60, Main Bazaar, Eguvapeta, Sidhout Mandal, Kadapa District. (Cell No. 7993110823).
42) D. Sreeramulu, S/o. D. Venkata Subbaiah, Hindu, aged about 60 years, Petty Shop, residing at D.No. 41/1286-6, Sankarapuram, Kadapa city & District. (Cell No. 7386029033).
43) Mucharla Krishnaiah, S/o. M. Ramanaiah, Hindu, aged about 55 years, Petty Shop, residing at New Sri Venkata Sai Ganesh Traders, Mydukur Road, beside Street of Poleramma Gudi, Opp: T.T.D. Kalyana Mandapam, Badvel Town, Kadapa District. (Cell No. 9440977483).
44) Sriram Mysuraiah, S/o. S. Bala Suraiah, Hindu, aged about 50 years, Medical Shop, C/o. Bala Suri Medical Store, Eguvapeta Main Road, Sidhout Village & Mandal, Kadapa District. (Cell No. 7993952890).
45) Changari Venkata Subbamma, W/o. C. Munaiah, Hindu, aged about 38 years, residing at Jyothi Village, Sidhout Mandal, Kadapa District. (Cell No. 9704416797).

...Respondents

NOTICE

Where as the Petitoner filed the insolvency Petition before the Honourable Principal Senior Civil Judge Court, Kadapa and the same is posted for your appearance on 17-11-2023, You are here by directed to appear before the Honourable Court at 10.30 A.M., in Person or through your councel, otherwise the Petition may be decided in your obsence.

//By Order of the Court//
K. RAMAKONDAIAH,
Advocate for the Petitioner,
KADAPA City. Cell No.9866809350.